పారిశుధ్య కార్యక్రమాలు విధిగా చేపట్టాలి

● సిబ్బంది పనితీరు మెరుగుపడాలి ● అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్

మున్సిపల్ కార్యాలయంలో రికార్డులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్

మక్తల్ టౌన్, మార్చి 27: మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో పారిశుధ్య కార్యక్రమాలు విధిగా చేపట్టి సిబ్బంది పనితీరును మెరుగుపర్చేలా చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ మయాంక్‌మిట్టల్ అన్నారు. బుధవారం ఆయన మక్తల్ పురపాలక కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. అనంతరం వార్డుల్లో చేపడుతున్న కార్యక్రమాలను మున్సిపల్ కమిషనర్ గోవిందరావును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో ప్రతిరోజూ పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి వార్డులన్నీ శుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని కమిషనర్‌ను ఆదేశించారు. వేసవి దృష్ట్యా వార్డుల్లో తాగునీటి సమస్య రాకుండా చర్యలు చేపట్టి నివేదికను అందించాలని సూచించారు. నూతనంగా నిర్మిస్తున్న గృహాలకు అనుమతులను ప్రతిరోజూ పరిశీలించాలన్నారు. అదేవిధంగా పట్టణ సమీపంలో ఏర్పాటవుతున్న వెంచర్లు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా? లేదా? అని పర్యవేక్షించాలని సూచించారు.

ఈవీఎం గోడౌన్‌కు భద్రత పెంచాలి..

పార్లమెంట్ ఎన్నికల కోసం నియోజకవర్గంలో ఎన్నికలకు అవసరమ య్యే ఈవీఎం గోడౌన్ వద్ద భద్రతను పెంచాలని తాసీల్దార్ సువర్ణరాజును ఆదేశించారు. బుధవారం మక్తల్‌లోని గోడౌన్-1లో ఈవీఎంలను భద్రపరిచే స్థలాన్ని అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎంలు ఉన్నన్ని రోజు లు గోడౌన్‌కు భద్రత పెంచాలని అధికారుల ను ఆదేశించారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు ఈ గోడౌన్ పరిసరాల్లో ఎవరూ సంచరించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గోవిందరావు, సిబ్బంది ఉన్నారు.

సకాలంలో సీఎంఆర్ బియ్యం అందజేయాలి

● అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్

మిల్లర్లతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్

నారాయణపేట టౌన్, మార్చి 27 : నిర్దేశించిన సమయానికి రైస్ మిల్లర్లు సీఎంఆర్ బియ్యాన్ని అందజేయాలని అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్ ఆదేశించారు. బుధవారం పట్టణంలోని కలెక్టరేట్‌లో రైస్ మిల్లర్లతో సమావేశమై మాట్లాడారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయంలోగా సీఎంఆర్ బియ్యం అందజేయకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి సుదర్శన్, మేనేజర్ దేవిదాస్ ఉన్నారు.

బ్యాంకు రుణాలు చెల్లించాలి

మాట్లాడుతున్న సహకార సంఘం చైర్మన్ వెంకటయ్య

హన్వాడ, మార్చి 27 : రైతుసేవా సహకార సంఘం బ్యాంకులో తీ సుకున్న పంట రుణాలు చెల్లించాలని సింగిల్‌విం డో చైర్మన్ వెంకటయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో రైతు సేవా సహకార సంఘ సర్వ సభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 5,618 మంది బ్యాంకులో సభ్యులు ఉన్నారన్నారు. 2022-23 ఖరీఫ్‌లో 26మందికి రూ.18.25 లక్షలు ఇచ్చామన్నారు. 2022-23 రబీలో 43మంది రైతులకు రూ.29.94లక్షలు రుణంగా ఇచ్చామని తెలిపారు. రుణాలను రైతులు సకాలంలో చెల్లించి మళ్లీ తీసుకోవాలన్నారు. ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి నేటికీ అమలు చేయలేదన్నారు. సకాలంలో రుణాలు చెల్లించకుంటే నోటీసులు అందజేస్తామన్నారు. ప్రతి సీజన్‌లో ఎరువులు అమ్ముతామని, రైతులు ప్రైవేట్‌లో తీసుకోకుండా బ్యాంకులోనే తీసుకోవాలని కోరారు. సమావేశంలో సింగిల్‌విండో వైస్ చైర్మన్ కృష్ణయ్యగౌడ్, ఇన్‌చార్జి మేనేజర్ ఉదయ్‌కుమార్, డైరెక్టర్లు శ్రీనివాసులు, రావి, తిరుమల్‌రెడ్డి, శ్రీను, పెంటమ్మ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునవ ఏమనగా, Salkarpet Village కి చెందిన Pedda Kommu Ramulu S/o Mallaiah, aged 35 years, Occ: Business, R/o H.No.1-63, Salkarpet Village, Bijinepally Mandal, Nagarkurnool Dist., **- Applicant/ borrower.** Smt. Pedda Kommu Renuka W/o Pedda Kommu Ramulu, aged 30 years, Occ: House hold R/o H.No.1-63, Salkarpet Village, Bijinepally Mandal, Nagarkurnool Dist., **Co-applicant / Property holder,** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, షాదీనగర్ బ్రాంచ్ గారికి ఇబ్బీ ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇబ్బీ ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రసుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇబ్బీ ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, షాదీనగర్ బ్రాంచ్ వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
Residential house Plot No.11 total extent 113.33 Sq.Yards, (111.47 Sq.meters) in Sy.No.16/E, 16/EE situated within the limits of Nagasala Village, Jadcherla Mandal, Mahabubnagar Dist.,
Bounded by: East : Plot No.12, **West:** 20Ft. Road, **North:** Plot No.9, **South:** Plot No.13

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar,
Mahabubnagar. Cell: 9440330760

చలివేంద్రం ప్రారంభం

నారాయణపేట టౌన్, మార్చి 27: బాటసారుల కో సం చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే పర్ణికారెడ్డి అన్నారు. పట్టణానికి చెందిన జై భవానీ ఫ్రూట్ మర్చంట్ యజమాని చందూసింగ్ తన తండ్రి శివ సింగ్ జ్ఞాపకార్థం పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆమె ప్రారంభించి మంచి నీ రు, మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో లలితా బాయి, దేవిసింగ్, సుధీర్‌సింగ్ పాల్గొన్నారు.

పాలమూరు జిల్లా దవాఖానలో..

పాలమూరు, మార్చి 27 : మహబూబ్‌నగర్‌లోని ప్రభుత్వ దవాఖాన ఆవరణలో బుధవారం వాసవి, వనిత క్లబ్‌ల ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని వాసవీ క్లబ్ జోనల్ చైర్మన్ శ్రీదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా దవాఖాన సూపరింటెండెంట్ డా.జీవన్ వీరికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో దవాఖాన డెవలప్‌మెంట్ డైరెక్టర్ రఘు, వాసవీ క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాస్, సెక్రటరీ రాఘవేందర్, కోశాధికారి భీమ్, వనిత క్లబ్ అధ్యక్షురాలు సువర్ణ, కోశాధికారి శిరీష, రీజియన్ చైర్మన్ చంద్రశేఖర్, సభ్యులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

DOCUMENT MISSING

I, **M.A.AZEEM SIDDIQUI** S/o **M.A.HAFEEZ SIDDIQUI,** age 43 years, occ: Business, R/o 1-4-134/a3, Bayamma Thota, Mahabubnagar has lost **document No. 1671/1992 of plot No. 69, 200 Sq.yrds Survey No 288** situated at Jadcherla Village, Mahabubnagar while traveling Mahabubnagar to Jadcherla on **20-03-2023** if anyone found please call **M.A.Azeem Siddiqui, Cell: 8019999951**

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములలో సమస్త తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

బయోమెట్రిక్‌ను పకడ్బందీగా అమలు చేయాలి

● ప్రైవేట్ దవాఖానల దరఖాస్తులు పరిశీలించాలి ● వైద్యాధికారుల సమీక్షలో కలెక్టర్ శ్రీహర్ష

వైద్యశాఖ అధికారులతో మాట్లాడుతున్న నారాయణపేట కలెక్టర్ శ్రీహర్ష

నారాయణపేట టౌన్, మార్చి 27 : ప్రభుత్వ దవాఖానల్లో బయోమెట్రిక్ విధానాన్ని పకడ్బందీగా అమలుచేయాలని కలెక్టర్ శ్రీహర్ష ఆదేశించారు. బుధవారం పట్టణంలోని కలెక్టరేట్‌లో వైద్యశాఖ అధికారులతో సమావేశమై మాట్లాడారు. ప్రజలకు వైద్యం అందించేందుకు వైద్యాధికారులు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలన్నారు. బయోమెట్రిక్ హాజరు లేకపోతే జీతం కట్ చేయాలని, విధులకు మూడురోజులు ఆలస్యంగా వచ్చినా జీతం కట్ చేయాలన్నారు. వైద్య సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటన వివరాలను ముందే అందజేయాలన్నారు. వైద్య సిబ్బంది ఈనెలలో ఎన్ని ఇండ్లను సందర్శించారు? పీహెచ్‌సీలు, సబ్‌సెంటర్ల వారీగా మండుల పంపిణీ, కమ్యూనిటీ మొబిలైజేషన్ తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. మక్తల్‌లో ప్రైవేట్ దవాఖానల ఏర్పాటుకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి క్లియర్ చేయాలన్నారు. సమావేశంలో డీఎంహెచ్‌వో సౌభాగ్యలక్ష్మి, డీఐవో శైలజ, ఎంపీహెచ్‌ఈవో గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో నీటి సమస్య ఉండదు

వేసవిలో జిల్లాలో తాగునీటి సమస్య ఉండదని, ప్రజల అవసరాలకు సరిపడా నీరు సరఫరా చేస్తామని కలెక్టర్ శ్రీహర్ష బుధవారం ప్రకటనలో తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా జిల్లాలోని 172 గ్రామాలకు కోయిల్‌సాగర్ రిజర్వాయర్ నుంచి చందాపూర్, కుసుమద్‌పల్లి నీటిశుద్ధి కేంద్రం ద్వారా నీటిని సరఫరా చేస్తామన్నారు. కోయిల్‌సాగర్‌లో ప్రస్తుతం 0.83 టీఎంసీల నిల్వ ఉందని, తాగునీటికి కొరత ఉండదన్నారు. జూరాల వెనుక జలాల నుంచి జిల్లాలోని 59 గ్రామాలకు పారేవుల, నందిమల్ల పథకాల ద్వారా నీరు అందుతుందని, జూరాలలో నీరు తగ్గినా సంగంబండ రిజర్వాయర్‌లో అందుబాటులో ఉన్న 0.7 టీఎంసీల్లో 0.5 టీఎంసీలు వినియోగించుకునే అవకాశం ఉందన్నారు. పేట మున్సిపాలిటీలో ప్రతిరోజూ 7.30 ఎంఎల్‌డీలు, మక్తల్ మున్సిపాలిటీలో 2.80 ఎంఎల్‌డీల నీరు అవసరం ఉండగా మన్యంకొండ నీటిశుద్ధి కేంద్రం నుంచి సరఫరా జరుగుతుందన్నారు. భగీరథ నీటి సరఫరాలో ఆటంకం కలిగితే ప్రత్యామ్నాయంగా పేటలో 104, మక్తల్‌లో 140 పవర్ బోర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తామని చెప్పారు. కోస్గి మున్సిపాలిటీలో 3,740 కేఎల్‌ల తాగునీరు అవసరం ఉండగా మిషన్ భగీరథ ద్వారా 1,390 కేఎల్, పవర్ బోర్ల ద్వారా 6,069 కేఎల్‌ల నీటిని సరఫరా చేస్తున్నారన్నారు.

ఉప ఎన్నికకు ఏర్పాట్లు పూర్తి

పోలింగ్ కేంద్రం వద్ద సిబ్బందికి సూచనలు చేస్తున్న ఎస్పీ యోగేష్ గౌతమ్

నారాయణపేట టౌన్, మార్చి 27 : మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ ఉప ఎన్నికల పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ శ్రీహర్ష తెలిపారు. బుధవారం పోలింగ్ కేంద్రం(ఎంపీడీవో కార్యాలయం)ను ఆయన పరిశీలించారు. ఉదయం 8గంటలకు పోలింగ్ ప్రారంభించాలని, ఓటర్లు తప్పా మిగతా వారు కేంద్రంలోకి రాకుండా చర్యలు చేపట్టాలన్నారు. తాగునీటి వసతి కల్పించాలని, ఎన్నికల సామగ్రిని పరిశీలించుకోవాలన్నారు. అంతకుముందు అదనపు కలెక్టర్ మయాంక్‌మిట్టల్ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో డీఎస్పీ లింగయ్య, జెడ్పీ సీఈవో శైలజ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు : ఎస్పీ

నేడు జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రం వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. బుధవారం పట్టణంలోని పోలింగ్ కేంద్రం (ఎంపీడీవో కార్యాలయం) వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. 80 మంది స్థానిక పోలీసులతోపాటు కేంద్ర సాయుధ బలగాలు బందోబస్తులో పాల్గొంటాయన్నారు. పోలింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, కేంద్రం చుట్టూ బారికేడ్లు, క్యూ, ట్రాఫిక్ డైవర్షన్ ఏర్పాట్లు చేయాలని పోలీసులకు సూచించారు. కార్యక్రమంలో డీఎస్పీ లింగయ్య, ఎస్‌బీ సీఐ రాంలాల్, సీఐ శివశంకర్, ఎస్సై వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సత్ప్రవర్తనతో మెలగాలి

జిల్లాలోని రౌడీ షీటర్లు, సస్పెక్ట్‌ల కార్యకలాపాలు ఎల్లప్పుడూ పోలీసు నిఘాలో ఉంటాయని, చట్టం నుండి ఎవరూ తప్పించుకోలేరని ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో జిల్లాలోని రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా నేర చరిత్ర, ప్రస్తుత వారి జీవన విధానంపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సత్ప్రవర్తనతో మెలిగే వారికి తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఫోరెన్సిక్ మాడ్యుల్, శాస్త్రీయ దర్యాప్తు పద్ధతులతో నేరస్తులు చట్టం నుంచి తప్పించుకోలేరన్నారు. నేరం చేసే ముందు తమ కుటుంబాలు, వారి భవిష్యత్తు గురించి ఆలోచించాలన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో రౌడీషీటర్లు ఎలాంటి అలజడులు సృష్టించకుండా మంచి ప్రవర్తన కోసం బైండోవర్ చేస్తామన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ లింగయ్య, మహేశ్, సీఐలు రాంలాల్, శివశంకర్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

మరికల్, మార్చి 27 : బతుకుదెరువు కోసం పట్నం వెళ్లి సొంతూరుకు తిరిగొస్తూ రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన ఎలిగండ్ల సమీపంలో చోటుచేసుకున్నది. మరికల్ ఎస్సై మురళి కథనం మేరకు.. మక్తల్ మండలం అంకేన్‌పల్లికి చెందిన పవన్‌కుమార్ బతుకుదెరువు కోసం హైదరాబాద్ వెళ్లాడు. పని నిమిత్తం బుధవారం తెల్లవారుజామున సొంతూరుకు వస్తుండగా ఎలిగండ్ల సమీపంలో లారీ బొలెరోను ఢీకొట్టింది. దీంతో బొలెరోలో ఉన్న పవన్‌కుమార్ (19) అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి కుటుంబస భ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏస్సై వెల్లడించారు.

అంబులెన్స్‌లో ప్రసవం

మరికల్, మార్చి 27 : మండలంలోని జిన్నారం గ్రామానికి చెందిన మాధవికి బుధవారం పురిటినొప్పులు వచ్చాయి. దీంతో ఆమెను అంబులెన్స్‌లో మహబూబ్‌నగర్‌కు తరలిస్తుండగా నొప్పులు తీవ్రం కావడంతో మార్గమధ్యంలోనే సిబ్బంది కాన్పు చేశారు. కాగా మగబిడ్డకు జన్మనిచ్చిందని, తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నట్లు 108 సిబ్బంది రామకృష్ణ, ఖదీర్ తెలిపారు. వీరిని పీహెచ్‌సీలో పరీక్షలు చేయించి జిన్నారానికి తరలించినట్లు వారు పేర్కొన్నారు.

నేడు పీయూలో వర్క్‌షాప్

పాలమూరు, మార్చి 27 : పాలమూరు విశ్వవిద్యాయంలో 'రెడ్యూసింగ్ వాటర్ ఫుట్ ప్రింట్ అండ్ అవాయిడింగ్ సింగిల్ యూజ్ ప్లాస్టిక్' అంశంపై గురువారం ఒక్క రోజు వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు పీయూ ఉపకులపతి లక్ష్మీకాంత్‌రాథోడ్ తెలిపారు. వర్క్ షాప్‌నకు సంబంధించిన బ్రోచర్‌ను వీసీ బుధవారం విడుదల చేసి మాట్లాడారు. సమావేశంలో పర్యావరణాన్ని ప్లాస్టిక్ వినియోగం ఎలా ప్రభావితం చేస్తుందనే అంశంపై రిసోర్స్ పర్సన్ పద్మ వివరిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి రిజిస్ట్రార్ డా.మధుసూదన్‌రెడ్డి, కోఆర్డినేటర్ డా.కరుణాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డా.బషీర్‌అహ్మద్, విభాగాధిపతి డా.విశ్వనాథ్ పాల్గొన్నారు.

హస్నాపూర్‌లో ఎన్ఎస్ఎస్ క్యాంప్

పాలమూరు, మార్చి 27 : భూత్పూర్ మండలం హస్నాపూర్‌లో ఎంవీఎస్ కళాశాల విద్యార్థులు బుధవారం ఎన్ఎస్ఎస్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల, కూడలీలను శుభ్రం చేసి గ్రామస్తులకు పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పించారు. నీటి వాడకం, నీటిని వృథా చేయొద్దని సూచించారు. అదేవిధంగా ఇంకుడుగుంతల వాడకం వల్ల భూగర్భజలాలు పెరుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు రాఘవేంద్రరెడ్డి, స్వరూప, గ్రామ యువకులు, ఎంవీఎస్ ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

మిగిలింది నాలుగు రోజులే..

● ఆస్తి పన్ను చెల్లించి అభివృద్ధికి సహకరించాలి
● మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి

మహబూబ్‌నగర్ టౌన్, మార్చి 27 : ఆస్తిపన్ను చెల్లించి పుర అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి అన్నారు. డ్రైవ్‌లో భాగంగా బుధవారం మర్లు, ఆర్టీసీ బస్టాండ్‌లో అధికారులను కలిసి ఆస్తిపన్ను చెల్లించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెలాఖరులోగా 100 శాతం పన్ను వసూలు చేయాలని ప్రత్యేక బృందాలకు సూచించారు. సిబ్బంది అలసత్వం వహించకుండా సకాలంలో విధులకు హాజరు కావాలన్నారు. ఇచ్చిన టార్గెట్ పూర్తి చేయాలని, ఇంకా నాలుగు రోజు మాత్రమే మిగిలి ఉందని గుర్తు చేశారు. ఇండ్లు, వాణిజ్య సముదాయాల యజమానులు పెండింగ్ బకాయిలు చెల్లించి సహకరించాలని కోరారు. 2023 వరకు పెండింగ్ బకాయిలు ఉన్న వారి వడ్డీపై 90శాతం వడ్డీ మాఫీ అవుతుందన్నారు. సెలవుల్లో కార్యాలయంలో కౌంటర్లు అందుబాటులో ఉంటాయని, వార్డులో ప్రత్యేక బృందాలు పన్ను వసూలు చేస్తారని తెలిపారు. ఆయన వెంట మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

తిమ్మయ్యపల్లికి ప్రథమ బహుమతి

తిమ్మయ్యపల్లి భజన మండలికి నగదు బహుమతిని అందజేస్తున్న నిర్వాహకులు

నవాబ్‌పేట, మార్చి 27 : మండలంలోని పల్లెగడ్డ ఆదిబసవేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి ఆలయ ఆవరణలో జిల్లాస్థాయి భజన పోటీలు నిర్వహించారు. కాగా మండలంలోని తిమ్మయ్యపల్లి శ్రీరామాంజనేయ భజన మండలికి ప్రథమ బహుమతి లభించగా.. వారికి నిర్వాహకులు రూ.10వేల నగదు బహుమతి అందజేశారు. వనపర్తి జిల్లా మాందాపూర్ గ్రామ వీరభద్ర భజన మండలికి రెండో బహుమతిగా రూ.8వేల నగదు, గురుకుంట వీరాంజనేయ భజన మండలికి మూడో బహుమతిగా రూ.6వేల నగదు అందజేసి సభ్యులను సన్మానించారు. విజేతలకు పారిశ్రామికవేత్త మన్నె జీవన్‌రెడ్డి నగదు బహుమతులతోపాటు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో నిర్వాహకులు జంగయ్య, రాములు, వెంకటయ్య, నర్సింహులు, సత్యయ్య, అర్చకులు, కళాకారులు పాల్గొన్నారు.

విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

విద్యార్థులతో కథనాలు చదివిస్తున్న ఏఎంవో శ్రీనివాస్

పాలమూరు, మార్చి 27 : విద్యలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ ఏఎంవో శ్రీనివాస్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని హౌసింగ్‌బోర్డు ప్రాథమిక, ప్రాథమికోన్నత, దివిటిపల్లిలోని ప్రభుత్వ పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లైబ్రరీ, తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో వివిధ కథల పుస్తకాలను చదివించారు. దివిటిపల్లి పాఠశాలలో విద్యార్థుల హాజరు, వారి విద్యా సామర్థ్యాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

ఏవోకు నోటీసు అందజేస్తున్న నాయకులు, కార్మికులు

నారాయణపేట టౌన్, మార్చి 27 : ప్రభుత్వ వైద్యవిధాన పరిషత్ పరిధిలో పనిచేస్తున్న పారిశుధ్య సెక్యూరిటీ, పేషంట్ కేర్, సూపర్‌వైజర్లు, కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి సురేశ్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కొండన్న అన్నారు. బుధవారం పట్టణంలోని జనరల్ దవాఖానలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదు నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడం వల్ల కార్మికులు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 1 నుంచి దవాఖాన కార్మికులు నిరవధిక సమ్మెలో పాల్గొంటారని తెలిపారు. అనంతరం ఏవోకు సమ్మె నోటీసు అందజేశారు. కార్యక్రమంలో దవాఖాన కార్మికులు మహాదేవి, అరుణ, చెన్నమ్మ, లక్ష్మి, కవిత, సుభాష్ పాల్గొన్నారు.

కనీస సౌకర్యాలు కల్పించాలి

ఉపాధి హామీ పనిచేస్తున్న కూలీలకు 200 పనిదినాలు కల్పించాలని ఏఐపీకేఎంఎస్(అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం) జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, సహాయ కార్యదర్శి హజిమల్లాంగ్ అన్నారు. బుధవారం పట్టణంలోని భగత్‌సింగ్ భవనంలో ఏఐపీకేఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఉపాధి కూలీలు పనిచేసే ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. రోజు వారీ కూలి రూ.600 చెల్లించాలన్నారు. ఆధార్ అనుసంధాన సమస్యను వెంటనే పరిష్కరించి వేతనాలు చెల్లించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్రాములు, నాయకులు కనకరాయుడు, సాయిలు, నరసింహరాజు పాల్గొన్నారు.

రైతుల ఉసురు తీస్తున్న కాంగ్రెస్

మక్తల్ టౌన్, మార్చి 27 : కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఉసురు తీస్తున్నదని బీఆర్ఎస్ నాయకులు మహిపాల్‌రెడ్డి బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందనే సంకల్పంతో వారి అవసరాలను తీర్చిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనన్నారు. తొమ్మిదేండ్లపాటు రాష్ట్రంలో ఒక్క రైతు కూడా కన్నీరు పెట్టకుండా, ఆత్మహత్యలు చేసుకోకుండా సంతోషంగా సాగు చేశారని గుర్తుచేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిందన్నారు. మూడు నెలలు గడిచినా ఎలాంటి సహాయం చేయకుండా రైతుల జీవితాల్లో కారుమబ్బులు నింపిందని విమర్శించారు. కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చి వంద రోజులు దాటినా రైతు రుణమాఫీ చేయలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నాయకులు తమ జేబులు నింపుకోవడానికి పరితపిస్తున్నారు తప్పా రైతులను పట్టించుకోవడం లేదన్నారు. కాంగ్రెస్ రాచరిక పాలన ప్రతి ఒక్కరికీ అర్థమైందని, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు భారీ స్థాయిలో ఎంపీ స్థానాలు రావడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు.

జోరుగా ఉపాధి పనులు

దేవరకద్ర, మార్చి27: మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఉన్న మల్లెల పాపయ్య కుంటలో జోరుగా ఉపాధి పనులు కొనసాగుతున్నాయి. కొన్ని రోజులుగా ఉపాధి హామీ పథకం కింద కుంటలో పూడికతీత పనులు చేపట్టారు. తీసిన మట్టిని కట్ట బలోపేతం చేయడానికి వేస్తున్నారు. కొంతమంది రైతులు ఒండ్రుమట్టిని ట్రాక్టర్ల ద్వారా పొలాలకు తరలిస్తున్నారు. పని ప్రదేశంలో కూలీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక వసతులు కల్పించినట్లు ఉపాధి సిబ్బంది తెలిపారు.

ఆధునిక పరికరాలతో టీబీ పరీక్ష

భూత్పూర్, మార్చి 27: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ పరీక్షలను ఆధునిక పరికరాలతో చేస్తున్నట్లు వైద్యాధికారి అబ్దుల్ రబ్బు తెలిపారు. బుధవారం ఆయన ఇందుకు సంబంధించి కరపత్రం విడుదల చేసి (ఇగ్రా) పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీబీ పరీక్షలను ప్రతి ఒక్కరూ చేయించుకోవచ్చన్నారు. ఈపరికరాలతో పరీక్షకు సంబంధించి రిజల్ట్ వెంటనే వస్తుందని తెలిపారు. ప్రభుత్వ దవాఖానల్లో ఉచితంగానే సేవలు పొందవచ్చని సూచించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో అయూబ్‌ఖాన్, సూపర్‌వైజర్ యాదమ్మ, జీత్ సంస్థ కోఆర్డినేటర్ రాఘవేందర్‌గౌడ్, హెల్త్ అసిస